21 OCT 2020 ANDHRA JYOTHI

# యానాంలో ఎన్నికల బూత్‌ల కుదింపు



మాట్లాడుతున్న పరిపాలనాధికారి శివరాజ్‌మీనా

యానాం, అక్టోబరు 20: యానాం నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్‌లు కుదించడానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. యానాం ఎన్నికల అధికారి, పరిపాలనాధికారి శివరాజ్‌మీనా ఎ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు 1,400మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఉండేది. అయితే ఇటీవల కేంద్ర ఎన్నికలశాఖ ఒకోక్క పోలింగ్‌బూత్‌కు 1400మండి 1500కు పెంచే ప్రతిపాధనను తీసుకురావటం జరిగింది. వాటి అంశాలపై చర్చించారు. అదేవిదంగా పలు పోలీంగ్‌బూత్‌లను మార్పుపై చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి గిడ్ల చంద్రరావు, బీజేపీ ప్రతినిధి కానకాల రామదాస్, అన్నాడీఎంకే ప్రతినిధి మంచల సత్యసాయికుమార్, ఎన్ఆర్ కాంగ్రెస్ ప్రతినిధి మల్లాడి శామ్యూల్, శ్రీధర్ శ్రీమంతుల, డీఎంకే ప్రతినిధి తాజుద్దీన్ బాషా, బీఎస్పీ ప్రతినిధి మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రసుత్త వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కోనేందుకు సిద్ధండా ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్పీ భక్తవత్సలన్, మున్సిపల్ కమిషనర్ గౌరిసరోజా, ప్రజా పనుల శాఖ ఈఈ దారా సుబ్బరాజు, విద్యాశాఖధికారి కాలేసాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### సాంకేతికతను వినియోగించుకోవాలి

రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా అన్నారు. మంగళవారం అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మ) ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ సాగులో రైతులు సాంకేతికతను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో కృషివాలా గ్రూప్ డైరెక్టర్ గోపాలకృష్ణ, వ్యవసాయశాఖ డీడీ కుమారవేలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు ప్రత్యేక పూజలు

● నేడు స్వామివారి కల్యాణం

యానాం, అక్టోబరు 20: యానాం శ్రీభూసమేత వెంటేశ్వరస్వామి సప్తమదశ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రజక సంఘం ఉత్సవదారుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో స్వామిని మందారపుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. బుధవారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**యానాం:** యానాం శివారు గిరియాంపేట రోడ్డులోని పాల కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. ఆలయ అర్చకులు కామేశ్వరశర్మ నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. స్థానిక త్యాగరాజువీధిలోని లలితాదేవి ఆలయంలో అమ్మవారు రాజమాతంగిగా దర్శనమిచ్చారు. గోపాల్‌నగర్‌లోని శారదాదేవి ఆలయంలో అమ్మవారు, శివాలయ ప్రాంగణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు విశేష పూజలు నిర్వహించారు.

ENADU

21 OCT 2020

### అట్రాసిటీ కేసు నమోదు

**యానాం:** మల్లవరానికి చెందిన ఎరికే మహేష్ తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేసినట్లు భీంనగర్‌కు చెందిన యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై కట్టా సుబ్బరాజు తెలిపారు.

### పోక్సో కేసులో వ్యక్తికి రిమాండు

**యానాం:** బాలికను ప్రేమ పేరుతో వంచించి అత్యాచారానికి పాల్పడిన యానాంకు చెందిన ఓ వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అతడిని అరెస్టు చేసి పుదుచ్చేరికి తరలించగా కోర్టు నిందితుడికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

### నూతన సాగు విధానంపై అవగాహన

**యానాం:** నూతన వ్యవసాయ విధానాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై రైతులకు స్థానిక మార్కెట్‌కమిటీ కార్యాలయంలో మంగళవారం అవగాహన కల్పించారు.

### ఉచిత బియ్యం పంపిణీకి సన్నాహాలు

**యానాం:** యానాం పౌరసరఫరాలశాఖ ద్వారా ఎరుపు రేషన్‌కార్డులు ఉన్న బీపీఎల్ కుటుంబాలకు రెండు నెలల ఉచిత బియ్యం పంపిణీకి ఏర్పాట్లు మొదలయ్యాయి. రెండురోజుల్లో ఒక్కో మనిషికి 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

వార్త VAARTHA

21 OCT 2020

# రోడ్ మలుపులో చెత్తకుండీ...ఆపై పశువులు...ట్రాఫిక్ ఇక్కట్లు

యానాం, అక్టోబర్20, ప్రభాతవార్త:

యానాంలో ప్రధాన రహదారిగా ఉన్న పిల్లారాయవీధిలో స్థానిక జూనియర్ కళాశాల ప్రహారిగోడ వద్ద (స్టేట్‌బ్యాంక్ సెంటర్) సుబ్రహ్మణ్యభారతివీధి మలుపులో ఉన్న చెత్తకుండీని అక్కడ నుండి తొలగించి వేరేచోట ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే స్టేట్‌బ్యాంక్ సెంటర్‌లో రోడ్ మలుపువద్ద కళాశాల ప్రహారిగోడ ప్రక్కన చెత్తకుండీ ఉండటంతో అక్కడ నిత్యం పశువులు గంటల తరబడి తిష్ట వేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.ఒక ప్రక్క వాహనాలు పార్కింగ్ మరో ప్రక్క చెత్తకుండీ...అదీ రోడ్ మలుపులో ఈ పరిస్థితి వల్ల నిత్యం ప్రజలు, వాహనదారులు రాకపోకల సమయంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నా మున్సివల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇక్కట్లుతప్పడం లేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చెత్తకుండీని వేరే చోటు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.యానాంలో రోడ్లపై పశువులు సంచారం రోజు,రోజుకు పెరుగుతున్నా పట్టించుకున్న నాథుడే కరవయ్యాడని ప్రజలు వ్యాపారస్తులు వాపోతున్నారు.జిల్లాలోని పలు



మున్సిపాలిటీలలో పశువులనురోడ్లపై వదిలిన పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పిస్తున్నారు.అప్పటికీ పరిస్థితి మారకపోతే పశువుల పెంపకం దారులకు భారీఫైన్ విధిస్తున్నారు.యానాం అధికారులు ఇందుకు భిన్నం..పశువుల సంచారంపై ధృష్టి సారించిన దాఖలాలే కనిపించడం లేదు.స్టేట్‌బ్యాంక్ సెంటర్‌లో ఉన్న చెత్తకుండీని తక్షణమే వేరే చోటకు మార్చాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యపై అధికారులు స్పందిస్తారో..లేదో చూద్దాం.

సాక్షి SAKSHI

21 OCT 2020

## కొత్తగా 18 పాజిటివ్ కేసులు

యానాం: నియోజకవర్గ పరిధిలో మంగళవారం కొత్తగా 18 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1858కు చేరుకున్నాయి. జీజీహెచ్‌లో 22 మంది, మెట్టకూరు కోవిడ్ ఆసుపత్రిలో 20 మంది చికిత్సపొందుతున్నారని, హోమ్ ఐసోలేషన్‌లో 22 మంది ఉన్నారని, 1736 మంది ఆరోగ్యవంతంగా డిశ్చార్జి అయ్యారని జీజీహెచ్ డీడీ కాశి సత్యనారాయణ తెలిపారు.

## వెంకన్నకు సహస్రనామార్చన

యానాం: యానాంలోని భూసమేత వేంకటేశ్వరస్వామి అష్టాదశ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రజకసంఘం ఉత్సవదారులుగా స్వామివారికి పుష్పాలతో సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం మూలవిరాట్‌కు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించారు.

## నిందితుడి అరెస్ట్

యానాం: నియోజవర్గ పరిధిలోని ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి పుదుచ్చేరికి తరలించినట్లు సీఐ గూటం శివగణేష్, ఎస్సై కట్టా సుబ్బరాజు మంగళ వారం తెలిపారు. ప్రేమిస్తున్నానని నటించి అనంతరం పరారైన వివాహితుడైన అరదాడి పోషియ్యపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామన్నారు.

## రాజమాతంగిగా లలితాదేవి

యానాం: శరన్నవరాత్రమహోత్సవాలలో భాగంగా పట్టణపరిధిలోని పడవలరేవుపీధిలో కొలువై యున్న శ్రీలలితాదేవి అమ్మవారు నాలుగోరోజు మంగళవారం రాజమాతంగిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. అమ్మవారికి పూజలు నిర్వహించారు. కోవిడ్ నేపథ్యంలో భక్తులు భౌతిక దూరాన్ని పాటిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు.



రాజమాతంగి
అలంకరణలో లలితాదేవి

21 OCT 2020 VELUGU

# సాంకేతికతను వినియోగించుకోవాలి



యానాం,అక్టోబరు20(వెలుగు విలేకరి): వ్యవసాయ సాగు విధానంలో వస్తున్న మార్పులు, నూతన పద్ధతులకి అనుగుణంగా రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా అన్నారు. మంగళవారం అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మ) ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యానాం నియోజకవర్గపరిధిలోని రైతాంగానికి రైతు సాధికారిత శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు, పంటలను చీడపీడల నుండి రక్షించుకోవటానికి, విత్తనాల ఎంపిక, వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృషివాలా గ్రూప్ డైరెక్టర్ గోపాలకృష్ణ, వ్యవసాయశాఖ డిడి కుమారవేలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో స్వామివారు

## - నేడు స్వామివారి కళ్యాణం



యానాం, అక్టోబరు20(వెలుగు విలేకరి): యానాం శ్రీ భూసమేత వెంకటేశ్వరస్వామి సప్తమదశ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. రజకసంఘం ఉత్సవదారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలకంరించారు. అనంతరం స్వామివారికి మందారపుష్పాలతో పూజలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. బుధవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.

# అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు





యానాం, అక్టోబరు20(వెలుగు విలేకరి): దేవీశరన్నరాత్రి మహోత్సవాల సందర్భంగా పలు ఆలయాల్లో అమ్మవార్లు వివిధ అలంకరణల్లో భక్తులకి దర్శనిమిచ్చారు. యానాం శివారు గిరియాంపేట రోడ్డులో గల పాలకనకదుర్గమ్మ వారి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. ఆలయ అర్చకులు కామేశ్వరశర్మ నేతృత్వంలో విశేష పూజలు చేపట్టారు. స్థానిక త్యాగరాజవీధిలోని లలితాదేవి ఆలయంలో అమ్మవారు రాజమాతంగిగా దర్శనిమిచ్చారు. స్థానిక గోపాల్‌నగర్‌లోని శారదాదేవి ఆలయంలో అమ్మవారు, స్థానిక శివాలయ ప్రాంగణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు విశేష పూజా కార్యక్రమాలను చేపట్టారు.

# అధికారులు అప్రమత్తంగా వుండాలి



యానాం, అక్టోబరు 20 (వెలుగు విలేకరి): వాతావరణశాఖ సూచలన మేరకు రానున్న గాలులు, వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేయడంలో అధికారులు జాగ్రత్తగా వుండాలని యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా అన్నారు. ఈ మేరకు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధశాఖల ఉన్నతాధికారుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు యానాం జలమయమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీరప్రాంత గ్రామాల్లోనూ, యానాం టౌన్‌లో చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ భక్తవత్సలన్, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, ప్రజాపనులశాఖ ఇఇ సుబ్బరాజు, విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌ల కుదింపు



యానాం, అక్టోబరు20(వెలుగు విలేకరి): యానాం నియోజకవర్గ పరిధిలోని పోలింగ్‌బూత్‌ల కుదింపుకి కేంద్ర ఎన్నికలశాఖ నిర్ణయించింది. :ఈ నేపథ్యంలో యానాం ఎన్నికల అధికారి, పరిపాలనాధికారి శివరాజ్‌మీనా నేతృత్వంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు 1400 మంది ఓటర్లకి ఒక్కో పోలింగ్ కేంద్రం ఉండేది. అయితే ఇటీవల కేంద్ర ఎన్నికల శాఖ ఒక్కొ పోలింగ్‌బూత్‌కి 1400 నుండి 1500 మంది ఓటర్లను పెంచే ప్రతిపాదన తీసుకువచ్చారు. దీనిపై సమావేశంలో చర్చించారు. పోలింగ్‌బూత్‌ల మార్పుపై చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి గిడ్ల చంద్రరావు, బిజెపి ప్రతినిధి కనకాల రామదాస్, అన్నాడిఎంకె ప్రతినిధి మంచల సత్యసాయికుమార్, ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మల్లాడి శామ్యూల్, శ్రీధర్ శ్రీమంతుల, డిఎంకె ప్రతినిధి తాజుద్దీన్ బాషా, బిఎస్పీ ప్రతినిధి మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.